ప్రజల మాట ప్రగతి బాట

సికింద్రాబాద్ నియోజకవర్గం


వృద్ధురాలికి కారుగుర్తును చూపిస్తున్న పద్మారావు, చిత్రంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి


ప్రచారంలో భాగంగా మైనార్టీ సోదరులతో పద్మారావు

## బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 1: తార్నాక డివిజన్ మాణికేశ్వరీనగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని డిప్యూటీ స్పీకర్ పద్మారావు ప్రారంభించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వరికుప్పల భూపాల్ (ఆర్కే భూపాల్) తన సొంత ఇంటిని బీఆర్‌ఎస్ కార్యాలయంగా ఏర్పాటు చేయడంతో ఆయనను పద్మారావు అభినందించారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులకు ఈ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బోదాసు శ్రీనివాసులు, బోదాసు గోవిందరాజు, బోదాసు రాజు, గండికోట రవితేజ, గండికోట కుమార్, రూపని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


**అభినందనలు:** 45వ జాతీయ స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన సీతాఫల్‌మండి డివిజన్‌కు చెందిన ప్రవళికను డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అభినందించారు.బుధవారం రాత్రి సికింద్రాబాద్ టకారబస్తీలోని పద్మారావు నివాసంలో పవళిక తమ కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసింది.తాను ఈ నెల 4నుంచి 8 వరకు జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జరిగే 45వ జాతీయ స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు.ఈ కార్యక్రమంలోగరికపాటిచంద్రశేఖర్,నవీన్‌గౌడ్,దయానంద్ పాల్గొన్నారు. – సికింద్రాబాద్


**చర్యలు తీసుకోవాలి:** మెదక్ ఎంపీ, దుబ్బాక నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిని, దానికి ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి కోరారు. బుధవారం హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 1:

## నేడు అడ్డగుట్టలో పద్మారావుగౌడ్ ప్రచారం

సికింద్రాబాద్, నవంబర్ 1: డిప్యూటీ స్పీకర్,బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి ప్రచార పాదయాత్ర గురువారం అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని జీఎం అంజయ్య విగ్రహం నుంచి ఉదయం 10 గంటలకు ప్రచార పాదయాత్ర ప్రారంభం కానున్నట్లు ఆపార్టీ సీనియర్ నాయకుడు బెజ్జంకి రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.


ప్రచారంలో భాగంగా చిన్నారిని ఎత్తుకున్న పద్మారావు


**మీఓటు మాకే..** మహిళలకు అభివాదం చేస్తున్న పద్మారావు

# అభివృద్ధిని చూసి.. ఓటేయండి

### ప్రచారంలో ఓటర్లకు పద్మారావుగౌడ్ సూచన

సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్‌లోని వివిధ కాలనీలు, బస్తీల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. వారసిగూడ, కౌసర్ మజీద్, పుల్లయ్య గల్లీ, ఎల్ నారాయణ నగర్, మారుతీ స్ట్రీట్, గొల్ల పుల్లయ్య బావి తదితర ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డితో కలిసి పాదయాత్రను నిర్వహించి, ఓటర్లను కలుస్తూ, వారిని పలకరిస్తూ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పద్మారావుకు స్థానికులు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలకడంతో పాటు ఎన్నికల్లో తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించామన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో అన్ని పథకాల అమలు సాఫీగా సాగుతోందని, లబ్ధిదారుల ఎంపికలో కూడా పారదర్శకంగా వ్యవహరిస్తూ దళారీల ప్రమేయాన్ని నివారించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శైలజ, సామల హేమ, లింగాని ప్రసన్నలక్ష్మి, రాసురి సునీత, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, నాయకులు నారాయణ, కరాటే రాజు, లింగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
– ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 1:


**మన గుర్తు చూడండి:** ఓటర్లకు కారు గుర్తును చూపిస్తున్న పద్మారావుగౌడ్


పద్మారావుకు హారతి ఇస్తున్న మహిళలు


**బిడ్డా విజయం మీదే..!**
పద్మారావును దీవిస్తున్న వృద్ధురాలు


ప్రచారంలో భాగంగా ఓ ఇంటిలో బట్టలు కుడుతున్న పద్మారావు




దుకాణదారుడికి కరపత్రాన్ని అందజేస్తున్న పార్టీ శ్రేణులు

## ఓయూలో ఘనంగా ఇండియన్ మైనింగ్ డే

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 1: ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో ఇండియన్ మైనింగ్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఈఏఐ), హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా ఇండియన్ మైనింగ్ డే పతాకాన్ని ఎగురవేసి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఎన్‌సీఎల్ ఇండియా లిమిటెడ్ మాజీ సీఎండీ సురేంద్ర మోహన్, ఎంఈఏఐ హైదరాబాద్ చాప్టర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎంఎస్ వెంకటరామయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మైనింగ్ డే ఆవశ్యకతను వివరించారు. భూగర్భంలోని వివిధ ఖనిజాలను వెలికితీసి, దేశాభివృద్ధికి మైనింగ్ విభాగం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. మైనింగ్ ప్లాన్ రూపొందించడం విద్యార్థులు సమగ్రంగా నేర్చుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని పాఠ్యప్రణాళికలో చేర్చాలని అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ మిట్టపల్లి సతీశ్‌కుమార్, శ్రీనివాస్, ఎంఈఏఐ ప్రతినిధులు పీటర్, ప్రొఫెసర్ శంకర్, పాపారావు, ప్రసాద్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the general public that **S.S.Builders** is the owner of **land admeasuring 2000 sq.yds., in survey no. 123 Ward No.12 & Block No.13 situated at Lalaguda Village, Secunderabad Mandal, Hyderabad District** who acquired the same vide Registered sale deed no. 501/2022,502/2022,503/2022 & 504/2022 and has approached **Unity Small Finance Bank Ltd** for financial assistance by offering the above mentioned property as security.

Whoever has got any claims or rights over the above mentioned property, Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice